ఉష్ణోగ్రతలు
గరిష్ఠం 34.0
ఏలూరు కనిష్ఠం : 26.0

మమ్మల్ని ముంచకండి..
గిట్టుబాటు ధర లేక నిరాశలో వర్జీనియా పొగాకు రైతులు 7

ఇరిగేషన్ ఎస్ఈ దేవప్రకాశ్ సరెండర్

» తమకవసరం లేదంటూ ఆ శాఖకు కలెక్టర్ వెట్రిసెల్వి లేఖ

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

జలవనరుల శాఖ ఎస్ఈ సీహెచ్ దేవ ప్రకాశ్ సేవలు తమకు అవసరం లేదని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆ శాఖ ఉన్నతాధికారులకు సరెండర్ చేస్తూ లేఖ రాశారు. సంబంధిత శాఖ వివరాలతో తనకు అందుబాటులో ఉండడం లేదని లేఖలో పేర్కొన్నారు. దీంతో ఆయన తతిమా పోస్టుకే పరిమితం కానున్నారు. కీలకమైన జలధార-జలపారతి కార్యక్రమంలో ఎస్ఈ పోస్టులో ఎవరిని నియమించకపోవడం విమర్శలకు తావిచ్చింది. హర్రి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న ఆయనను ఊహించి సరెండర్ చేశారు. ఏడాది క్రితం రెగ్యులర్ ఎస్ఈ ఏ.నాగార్జునరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ స్థానంలో తాడేపల్లిగూడెం ఆర్డీఎంగా ఉన్న దేవప్రకాశ్‌కు ఇన్‌చార్జి ఎస్ఈగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు కింద చేపట్టిన పనుల కొరకు పలువురు కాంట్రాక్టర్ల కోర్టును ఆశ్రయించడంతో ఆ కేసుల విచారణలు జరిగినప్పుడల్లా ఎస్ఈ కోర్టుకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను సరెండర్ చేయడం జలవనరుల శాఖలో చర్చకు దారితీసింది.

సర్.. 20 శాతం డిజిటలైజేషన్

సర్ ప్రగతిపై సమీక్షిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

పెదవేగి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్)-2026 ఎన్యూమరేషన్ ఫారాలు నూరుశాతం పంపిణీ వెంటనే పూర్తిచేయాలని, ఏమాత్రం జాలువత్తం వహించినా చర్యలు తప్పవని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఎన్యూమరేషన్ నిఖంధిని హెచ్చరించారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్‌పై అధికారులతో సమీక్షించారు. ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి పంపిణీలో వెనుకబడి ఉండడంపై ఆసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 15,79,042 (96.04 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశారు, వీటిలో 3,90,537 (20 శాతం) ఫారాలను డిజిటలైజేషన్ చేశామన్నారు. పెదవేగి మండలంలో 95.42 శాతం మాత్రమే ఫారాల పంపిణీ జరిగిందని, నూరుశాతం పూర్తి చేయాలని, డిజిటలైజేషన్ 12శాతం మాత్రమే జరిగిందని, ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియలో వెనుకబడి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సమయంలోగా పూర్తిచేయని సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కేఆర్ఆర్సీ డిప్యూటీ కలెక్టర్ కె.బాషర్, తహసీల్దార్ సీహెచ్.హేమప్రసాద్, ఎంపీడీవో టి.నాగేంద్ర కుమార్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముందు చూపేది?

» వచ్చేది వరదల కాలం.. ముంపు మండలాల ప్రజల్లో ఆందోళన

» ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించని అధికార యంత్రాంగం

» వరదలు వస్తే చెట్టుకొకరు.. పుట్టకొకరు వెళ్లాల్సిందేనా..!

ఏటా జూలై నుంచి సెప్టెంబరు వరకు కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల ప్రజలకు గోదావరి వరదల ముంపు పొంచి ఉంటుంది. భద్రాచలం వద్ద 43 అడుగులు గోదావరి నీటిమట్టం చేరుకోగానే మొదటి ప్రమాద హెచ్చరిక, 48 అడుగులకు రెండు, 53 అడుగులకు 3వ ప్రమాద హెచ్చరిక జారీచేస్తారు. అధికారులు అప్పటికప్పుడు మాత్రమే హెచ్చరికలు జారీ చేసి రక్షణ చర్యలు చేపడుతున్నారు. కేవలం బియ్యం నిల్వలు, ఇతరేతర నిల్వలు కొన్ని స్టాక్ పాయింట్ల వద్ద ఉంచుతున్నారు. ముందస్తుగా ఏ చర్యలు తీసుకోవడం లేదు. ఏటా వరద కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం గోదావరికి వరదలు వచ్చే సమయం కావడంతో అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోకపోతే వరద బాధితులు చెట్టుకొకరు, పుట్టకొకరుగా తరలిపోయే పరిస్థితి ఉంది.

తాటుకూరుగొమ్ము వద్ద నిండుగా గోదావరి

వేలేరుపాడు/కుక్కునూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): జూలై నెల వస్తుందంటేనే ముంపు మండలాల ప్రజలు గుండెల్లో గుబులు రేగుతుంది. గతంలో వలే గోదావరికి వరదలు వస్తే ఎక్కడికి వెళ్లాలి. ఎక్కడ తలదాచుకోవాలనే బెంగ ప్రతీ ఒక్కరిలోనూ ముందుగానే కనపడుతోంది. కొన్నేళ్లుగా జూలై రెండోవారం నుంచి గోదావరికి వరదలు రావడం పరిపాటిగా మారింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన నాటి నుంచి క్రమం తప్పకుండా ఏటా వరదలు వస్తూనే ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 50 అడుగులకు చేరితే తమ ప్రాంతాలకు వరద భయం మొదలయ్యేది. కానీ ప్రాజెక్టు నిర్మాణం చాలావరకు పూర్తవుతున్న కారణంగా నీటిమట్టాల అంచనాలు తలకిందులవుతున్నాయి. 30 అడుగులకు చేరుకోగానే మండలంలోని ఎద్దువాగు వంతెన ముంపునకు గురవుతోంది. ఇది దాదాపుగా వర్షాకాలం ముగిసేంత వరకు ముంపులోనే ఉంటోంది. దీని కారణంగా కొయిదా దాని 15 పరిసర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయి తీవ్ర అవస్థలు పాలవుతున్నారు. అలాగే 40 అడుగులకు చేరుకోగానే మండలంలోని మరో 20 గ్రామాలను గోదావరి వరద చుట్టుముట్టి రహదారులను ముంచివేస్తోంది. ఆప్రాంత వరద వస్తే ఆయా గ్రామాల్లోని ప్రజలను వదలలు, లాంచీల ద్వారా వునరావాస కేంద్రాలకు తరలించడం పరిపాటిగా మారింది. ఈ సందర్భంగా ఎన్నో ఆటంకాలు ఎదురవుతున్నా అధికార యంత్రాంగంలో ముందస్తు ప్రణాళిక లోపిస్తోంది.

అధికారుల నిర్లక్ష్యం

అనవాయితీగా గోదావరికి వరదలు వస్తాయని తెలిసినా ఆయా గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంలో అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వరదలు చుట్టుముట్టే తరుణంలో ఆయా గ్రామాల ప్రజలు తమకు దగ్గరగా ఉన్న కొండగుట్టల పైనే ఆశ్రయం పొందుతున్నారు. ముందుగానే కొండగుట్టలపై చిన్నపాటి గుడిసెలు వేసుకుని తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుంటుంటారు. రుద్రమ్మకోట, కోయిదా, కాచరం, చిగురుమామిడి, తదితర గ్రామాల ప్రజలు ఇలా గుట్టల పైకి చేరుకుంటారు. వేలేరుపాడు, తాటుకూరుగొమ్ము, నడిమగొమ్ము, తిరుమలాపురం, నాళ్లవరం, గ్రామాల ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటారు.

గాలికి వదిలేస్తున్నారు..

వునరావాస కేంద్రాల్లో బోజనం, తాగునీరు, వైద్యం అందిస్తున్నప్పటికీ గుట్టలపై ఆశ్రయం పొందుతున్న వారిని గాలికి వదిలేస్తున్నారు. గోదావరి వరద చుట్టుముట్టి కలుషిత నీటిని వాడుకోవాల్సి వస్తుంది. ఆహారానికి ఎదురుచూపులు చూడాల్సి వస్తుంది. గుట్టలపై నివాసాలు ఏర్పాటు చేసుకునే ప్రాంతాల్లో తాగునీటి బోర్లు ఏర్పాటు చేస్తామని కలెక్టరేట్ సహా అధికారులు బెబుతూనే ఉన్నా ఇప్పటి వరకు ఒక్కచోట కూడా బోర్లు వేసిందిలేదు. వరద బాధితులకు తాత్కాలిక గుడిసెలపై కప్పుకునేందుకు టార్పాలిన్లను సరాలంటో ఇవ్వకుండా వరదలు తగ్గిన తర్వాత ఇచ్చిన మటన్న గతంలో జరిగాయి. గుట్టలపై ఆశ్రయం పొందుతున్న వారికి విద్యుత్ సౌకర్యం ఉండక కిరకిలోసే గడప్పాల్సి వస్తుంది. ఇందుకోసం - **మిగతా 8వ పేజీలో**

రుద్రమ్మకోట గుట్టపై తాత్కాలికంగా వేసుకున్న గుడిసెలు (ఫైల్)

పోలవరం వద్ద అసంపూర్తిగా నిర్మించిన నెక్లెస్ బండ్

బలహీనంగా ఏటిగట్లు

పోలవరం : గోదావరికి వరద నీజను ప్రారంభం కానుంది. కానీ ఏటిగట్ల పరిరక్షణకు అధికారులు ఏ చర్యలు తీసుకోలేదు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేదగ్గర నుంచి పోలవరం మండలం మహాలక్ష్మీదేవి పేట వరకు ఏటిగట్లు పలుచోట్ల బలహీనంగా మారింది. ఉధృతంగా వరదలు వస్తే హడావిడిగా ఇసుక బస్తాలు, సర్చిబాదులు, వెదురు తడికలతో తాత్కాలిక పరిష్కారాలు చేస్తున్న జిల్లా యంత్రాంగం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజాగ్రహం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు స్పిల్‌వేకు ఇరువైపులా రివిట్‌మెంట్ నిర్మించక పోవడం వల్ల స్పిల్ ఛానల్‌కి అనుకుని ఉన్న మహానందీశ్వర స్వామి శివక్షేత్రం గట్టు ఆలయ విశాంతి భవనం పిల్లర్ల వరకు కోతకు గురైంది. ఎన్నో పిర్యాదులు చేయగా రాత్రికో కొండేమేర రక్షణ చర్యలు చేసినా స్పిల్‌వేనుంచి వచ్చే వరద జలాల తాకిడికి అవి గోదావరిలో కొట్టుకుపోయి భవనం వరద నీటిలోకి పడిపోయే ఆపకాశాలు కనిపిస్తున్నాయి.

● పట్టిసీమ ఫెర్రీ రేవులో కొన్నాడ కాలువ ఆవుట్‌ఫాల్ స్లూయిజ్ వద్ద వరద జలాల తాకిడికి స్లూయిజ్ స్పిల్ ఛానల్ ఎడమ గట్టు పూర్తిగా కోతకు గురై పంచాయితీ భవనం స్పిల్ ఛానల్‌లోకి పడిపోయే పరిస్థితి వచ్చి ఆరేళ్యయింది. అప్పటి నుంచి పట్టిసీమ మహాశివరాత్రి - **మిగతా 8వ పేజీలో**

6

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఘనంగా ఆరో స్నాతకోత్సవం

కొత్త ఏజన్సీ వంటలు.. పాత పేరునే బిల్లులు

» కలెక్టర్‌కు ఫిర్యాదు.. విద్యా శాఖ ఉన్నతాధికారుల విచారణ

ముదినేపల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి).మధ్యాహ్న బోజన పథకం నిర్వహణపై విద్యాశాఖ అధికారుల అజమాయిషీ పర్యవేక్షణ కొరవడడంతో వంట ఏజన్సీల నిర్వాహకులు ఆర్థిక బబ్బంధులను ఎదుర్కొంటున్నారు. వంట ఏజన్సీ నిర్వాహకులు మారిన సందర్భాల్లో కొత్త ఏజన్సీల నమోదు, బ్యాంకు ఖాతాల మార్పిడి విషయాల్లో జరుగుతున్న జాప్యం కారణంగా బోజన పథకం బిల్లుల నిర్వాహకులకు సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న బిల్లులకు సంబంధించిన సొమ్ములు మాసేసిన పాత వంట ఏజన్సీ నిర్వాహకుల ఖాతాలకే జమ అవుతున్నాయి. వంటలు చేస్తున్న కొత్త ఏజన్సీల నిర్వాహకులు నెలల తరబడి బిల్లుల కొసం ఎదురు చూస్తూ అప్పుల పాలవుతున్నారు. ముదినేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో సరిగ్గా ఇదే జరిగింది. ఈ హైస్కూల్లో 2025 అక్టోబరు నెలాఖరు వరకు వంటలు చేసిన ఏజన్సీ నిర్వాహకులు మానేయగా, నవంబరు నుంచి కొత్తఏజన్సీ వంటలను చేపట్టింది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల బిల్లులు మాత్రమే కొత్త ఏజన్సీ బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. గత ఏడాది నవంబరు, డిసెంబరు తః ఏడాది జనవరి నెలల బిల్లుల సొమ్ములు తమ ఖాతాలో జమ కాలేదని నిర్వాహకులు మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఆ మూడు నెలల బిల్లుల సొమ్ములు సుమారు రూ. మూడు లక్షల పాత ఏజన్సీ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్టు గుర్తించారు. దీనిపై కొత్త నిర్వాహకులు గత సోమవారం డీజేఆర్‌ఎస్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అధికారులు తప్పిదం వల్లే తమ ఖాతాకు సొమ్ము జమ కాలేదని నిర్వాహకులు వాపోతున్నారు. ఈ విషయంపై హైస్కూలు ఇన్‌చార్జి హెచ్ఎం ప్రసాదాన్ని అడగ్గా దీనిపై ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు.

ముదినేపల్లి హైస్కూల్లో వంటలు చేస్తున్న కొత్త ఏజన్సీ నిర్వాహకులు

డ్రోన్‌దోను విడుదల చేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కిశోర్, ఎమ్మెల్యే చంటి తదితరులు

యువత మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

» కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు క్రైం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన ద్వారానే వాటి వినియోగాన్ని నివారించవచ్చని కలెక్టర్ వెట్రిసెల్వి పేర్కొన్నారు. సమాజ్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం, నివారణ, అవగాహన కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల నిఖంధికి, పోలీస్ సిబ్బంది, విలేకరులకు నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ కేపీఎస్ కిశోర్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లతో కలిసి ఆమె బహుమతులను అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే నేషనల్ డెడికేషన్ హెల్ప్‌లైను నెంబరు 14446, ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972 సంప్రదించాలన్నారు. క్రికెట్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన పోలీస్, నన్నల గ్రామ, వార్డు సచివాలయాలు, గృహ నిర్మాణ శాఖ సిబ్బందికి, గంజాయి నియంత్రణలో ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి, మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణపై పాఠశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మెమెంటోలు, బహుమతులను అందజేశారు. డ్రైనీ కలెక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో చుక్కలమందును పరిశీలిస్తున్న ప్రాంతాధికారి ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శోభ

నేడు పోలియో చుక్కల మందు పంపిణీ

ఏలూరు అర్బన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి):ఐదేళ్లలోపు చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 1,80,575 మంది చిన్నారులకు ఈ మందు పంపిణీ నిమిత్తం 1094 బూత్‌లను ఏర్పాటుచేశారు. వీటిలో 114 నగర ప్రాంతాల్లో, 799 గ్రామీణ ప్రాంతాల్లో, 181 గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయి. అదనంగా రైల్వేస్టేషన్లు, బస్తాండ్లు, జనసమ్మర్దంగల కూడళ్లలో మూడు షిఫ్టులలో పనిచేసేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. పోలియో చుక్కల పంపిణీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం ఏలూరు పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ యు.శోభ మాట్లాడుతూ ఆదివారం పోలియో వ్యాక్సిన్‌ను బూత్‌లలో వేయించకోని పిల్లలకు 29, 30 తేదీల్లో వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలమందు వేస్తారన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (డిప్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆన్లైన్ కోడ్ : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నింబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనపై చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేయుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకోనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తులు ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఏలా ఫున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నిరువున నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత(లు) : శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త : మహేశ్వర శ్రీనివాస్, ఇ.నెం. 76-3-9/2ఎ, ఆశ్రమం కిట్టు, భవానీపురం, విజయవాడ (అర్బన్), విద్యారథపురం, కృష్ణాజిల్లా - 520012. డిమాండ్ నోటీసు తేది: 18-07-2019
డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ మొత్తం : తే.15.07.2019 నాటికి రూ.24,67,114/- + తే.16.07.2019 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మెరుగునను. ప్రస్తుత బకాయి మొత్తం: తే.23-06-2026 నాటికి రూ.50,38,771.58 పై + తే.24.06.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మెరుగునవి (యూనుపటి జమలు మినహాయించిన తరువాత).
షెడ్యూల్ ఆస్తి వివరములు:
శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారికి చెందిన ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, పట్టూరు ఎస్ఆర్‌ఓ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు గ్రామ పంచాయితీ పరిధి అర్.ఎస్.నెం. 427/4, 429/1 మరియు 429/7 లోని మొత్తం 340.35 చ.గజాల విస్తీర్ణంలో గల ఖాళీ నివాస ప్లాట్ నెం.లు 1 మరియు 2ల యావత్తు అస్తి సేల్ డీడ్ నెం.2269/2016, తేదీ.16.07.2016 ప్రకారం శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు - 71'-3", దక్షిణం : అమ్మకంలోని విడిచిపెట్టిన స్థలం - 43'-0", పడమర : అమ్మకంలోని విడిచిపెట్టిన స్థలం - 71'-3", ఉత్తరం : ప్లాట్ నెం.3 - 43'-0".
రిజర్వు ధర : రూ.17,36,000/- ధరావత్తు : రూ.1,73,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 ఋణగ్రహీత(లు) : శ్రీమతి కూచిమంచిని నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, 3వ ఫ్లాం, దోర్ నెం.59ఎ-18-15, ఫస్ట్ క్రైస్ట్ క్లబ్ దగ్గర, టీచర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా-520008. వేరొక రిరువనామ: శ్రీమతి కూచిమంచిని నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నెం.22, ఎన్ఎస్ఇఎల్ నగర్, 5వ రోడ్డు, పంట కాలువ రోడ్డు, విజయవాడ. వేరొక చిరునామా: శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఇ.నెం.60-6-7, 3వ క్రైస్, సిద్ధార్థ నగర్, మొగల్రాజపురం, విజయవాడ - 520008. డిమాండ్ నోటీసు తేది: 02-01-2020
డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ మొత్తం : తే.02.01.2020 నాటికి రూ.29,50,489/- + తే.03.01.2020 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మెరుగునను. ప్రస్తుత బకాయి మొత్తం: తే.23-06-2026 నాటికి రూ.63,53,705.44 పై + తే.24.06.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మెరుగునవి (యూనుపటి జమలు మినహాయించిన తరువాత).
షెడ్యూల్ ఆస్తి వివరములు:
శ్రీమతి కూచిమంచిని నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం గారికి చెందిన ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, పట్టూరు సబ్ రిజిస్ట్రీ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం.427/4, 429/1 & 429/7లో మొత్తం 464.05 చ.గజాలు (250.25 చ.గజాలు + 151.60 చ.గజాలు + 62.20 చ.గజాలు) విస్తీర్ణంలో ప్లాటు నెలువు.విఐఎ-2, 5, 6లో గల యావద్భాగ్య శ్రీమతి కూచిమంచిని నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీనివాస సుబ్రహ్మణ్యం (రిజిస్టర్డ్ దాన్యమెంట్ నెం.3143/2016, తేది: 27-09-2016, ప్రకారం) ప్లాటు నెం.విఐఎ-2లో గల 250.25 చ.గజాలకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.విఐఎ-3లో గల స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.విఐఎ-1లో గల స్థలం. ప్లాటు నెం.5లో గల 151.60 చ.గజాలకు హద్దులు: తూర్పు: దగ్గర తెలుపబడిన 3వ బజక్‌లో గల ప్లాటు నెం.6, దక్షిణం: హద్దుదారు పరిసర స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.విఐఎ-1లో గల స్థలం. ప్లాటు నెం.6లో గల 62.20 చ.గజాలకు హద్దులు: తూర్పు: హద్దుదారు పరిసర స్థలం, దక్షిణం: హద్దుదారు పరిసర స్థలం, పడమర: దగ్గర తెలుపబడిన 2వ బజక్‌లో గల ప్లాటు నెం.5, ఉత్తరం: రోడ్డు.
పైన తెలిపిన బజక్ నెం.1 నుండి 3ల మొత్తం విస్తీర్ణం 464.05 చ.గజాల నివాస ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ.23,66,000/- ధరావత్తు : రూ.2,36,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 16-07-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయము: తే:29-06-2026 నుండి 15-07-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నింబంధన కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్టర్డ్, ఇయండి, వేలం యొక్క వివరములు మెరుగున వాటి గురించి సర్టిఫైడ్ ప్రొడ్యూస్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & లోపల్ క్రెడిట్ కార్డ్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.
2) ఆస్తుల రిజిస్ట్రేషన్ మరియుకొనుగోలు చార్జీలు స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా కొనుగోలు దారే భరించవలసిన.
గమనిక : అక్కడి గల చిరునామా ఇ-వేలం కేటాయిస్తే PSB Alliance యొక్క మెయిల్ https://baanknet.com సందు క్రీ-బిడ్ & ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
తేది: 23-06-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(ఏలూరుసిటీ-ఆంధ్రజ్యోతి)

పలుచోట్ల వర్షాలు

ఎలనినో ప్రభావం ఉన్నా జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం జిల్లాలో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఒక పక్క వర్షాలు కురుస్తున్నా ఉక్కబోత తగ్గడం లేదు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా సార్వా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి నారుమళ్లు, నాట్లు సాగుతున్నాయి. 24 గంటలో అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 86.2 మిల్లీమీటర్లు (8.6 సెంటీమీటర్లు) వర్షపాతం నమోదైంది. జిల్లాలో సరాసరి వర్షపాతం 16.7 మి.మీ. మండలాల వారీగా. ముదినేపల్లి 83.6, మండవల్లి 67.4, ఉంగుటూరు 55.6, కలిదిండి 28.4, నిడమర్రు 27.6, భీమడోలు 20.6, ఆగిరిపల్లి 19.6, టి.నరసాపురం 14, కైకలూరు 10.2, నూజివీడు 8.2, ఏలూరు అర్బన్ 8.2, కుక్కునూరు 7.4, పెదపాడు 6.4, చింతలపూడి 6.2, చాట్రాయి 5.6, దెందులూరు 5.4, పెదవేగి 2.4, కామవరపుకోట 1.6 ఏలూరురూరల్ 1.6 మి.మీ. వర్షపాతం నమోదైంది.

జలమయమైన మండవల్లి

మండవల్లి : మండలంలో శనివారం కురిసిన భారీవర్షం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ప్రధాన రహదారులు, కాలనీలు నీటమునిగాయి. డ్రెయినేజీలు పొంగిపొర్లడంతో వర్షపు నీరు రోడ్డుపైకి చేరి నిలిచిపోయింది. జాతీయ రహదారి-165పై మోకాళ్ల లోతు వరకు నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దిన్నక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల వర్షం పడ్డే ప్రతిసారి ఇదే పరిస్థితి ఎదురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

భారీ వర్షంతో మండవల్లిలో జలదిగ్బంధమైన జాతీయ రహదారి